

లికే వాలుమాపులతో—ఒప్పులుగుల్కే మృదు మధుర వాక్కులతో—లేమందహాస చంద్రికలు చిందులుద్రొక్కె అరటిదూటలవంటి హస్తాలతో తములపాకుల నందించింది ప్రభాకరుడికి. ఆనంద రస తరంగడోలికల నూగులాడుతూ అమూల్య ములైన సుఖసౌరభాల నాఘ్రాణిస్తూ సౌదామి నిని గాఢాలింగన మొనర్చుకున్నాడు ప్రభాకరుడు. అంతలో గూటిలోని అలారంగడియారం గణ గణ చప్పుడుచేయడం మొదలెట్టింది. ఆచప్పుడికి మెళకువ వచ్చి కండ్లువిప్పి చూచుసరికి తాను పద్మావతీ—భార్య — బాహుపంజరబద్ధుడై యున్నట్లు తెలిసికొని సిగ్గుపడ్డాడు ప్రభాకరుడు.

---

## చీకటి సరసం.

నడిమింటి గుంపస్వామిగారు.

క

నరహరి రావు నవీనపురుషుడు. పదునెనిమిది వత్సరముల ప్రాయము. ప్రస్తుతం స్కూలుఫైనలుక్లాసు చదువుచున్నాడు. గాని యీ కో ఎడ్యుకెషన్ వలన మనసంతా, రామామణిమీదనే ఉండేది. ఆపదునారు వత్సరముల ప్రాయము, మేలిమిబంగారమును బోలు శరీరచ్ఛాయ, ఆసింహమధ్యమువంటి నడుము, చుక్కలరేని ధిక్కరించు చక్కదనం, తుమ్మెదలబారు నినుమడించు కేశజాలం, ఆగుత్తసిల్కు రవిక, సైటపరికిణీ, ఆహంసనడకలు ప్రతిదినం గమనిస్తూ ముగ్ధుడైనాడు నరహరిరావు. తన ఆలోచనాంబుధిలో ప్రేమకరమగు రామామణీ నౌక అహర్నిశలు (కలలలోగూడ) తాండవిస్తూ యుండేది. చదువుకు షష్ఠిపూర్తి అయినా స్కూలు మానలే నరహరిరావు.

పురుషుడు స్త్రీ నెంతప్రేమించినా ఆమె ఇన్ రిటర్న్ లవ్ చేయకపోతే, ఆపురుషుని అవస

బ్రిహ్మాకైనా చెప్పతరముగాదు. గాని ముఖ్యంగా మ్యూచువల్ లౌ ఉందని చెప్పొచ్చు రామామణీ నరహరుల పట్ల. ప్రతిదినం వారు కనుసైగలేకాని, మొట్టిసంభాషణకూ నుపక్రమించలేదు (క్రైం లెదు).

ఖ

నరహరిరావు క్లాసుమేట్, మురహరిరావు. రామామణి అతన్ని ప్రేమించలేదని కన్నుగుట్టుకున్నట్టువుంది మురహరికి. ఏం జేస్తాడు పాపం! నాలుక చప్పరిస్తూ క్లాసులో వారిద్దరి కెదురుగా కూచుంటాడు షోకుగా తయారై. ఒడలు విరుచుకొనుచూ, ఆవలింతలుతీస్తూ పాఠంవైపు దృష్టిలేక, ఏమిటో గొణుక్కుంటూ, టీచర్లకు అవకతవక జబాబులు చెప్తూ, సరివారిచే పరిహాసింపబడుతూయుంటాడు మురహరి. కందకులేనిదురద బచ్చలికొచ్చిందన్నట్లు, వారిద్దరు ప్రేమించుకొంటే యితనికెందుకు! (అయితే లోకనైజాలెండి) ఏలాగైనా రామామణీ నరహరులను మోసంచేద్దాం అనుకున్నాడు. రామామణీ అధరసుధారసమును హృదయసంతుష్టిగా గ్రోలి, స్నేహితుని వంచించాలని శపథం జేజాడు మురహరి.

“జలనిధులింకుగాక కులశైలములేదును గ్రుంకుగాక” యన్నట్లు ఏది యెలాతటస్థించినను, నరహరి మణి ప్రేమకు పాత్రుడై నిత్యము యుత్తరప్రత్యుత్తరాలు సాగిస్తున్నాడు.........
..............................

మురహరి అనేకకుయుక్తులుపన్ని, తనమనోరధమును సఫలీకృతముకై 'ప్రధమపాదే' కుడ్యపరికటనలు జరిగిస్తున్నాడు. కాని రామామణి చలింపలేదు..............................

గ

రామామణికి రంగమ్మ నమ్మకమయిన సేవకురాలు యింట్లోవున్న వారందరికన్నా. ఈమె చేతనే గుప్తంగా లౌ లెటర్సు పంపుతూ యుంటటం మామూలు. ..............................
..............................

ఆదినమాదివారం. నరహరిరావు ప్రాతఃకాల కృత్యములు నెరవేర్చుకొని, తన లాడ్జిలో కుర్చీపై కూర్చుని వీధివైపు వేగగా చూస్తున్నాడు. ఆత్రోవనే రవగమ్మ రాకనుగుర్తించి, తనకడకు రమ్మని కనుసైగచేసెను. ఆమెరాగానే, చేత రెండురూకలనిడి యొకయుత్తరమును రామామణికొఱకిచ్చి పంపివేసెను.

రంగమ్మ సంతసించి యుత్తరమును పయ్యెదలోనిడుకొని, మణిగృహామునకు బోవుచుండగా నామెకెదురుగా మురహరిరావు వచ్చుచుండెను.
..............................

మురహరి (నవ్వుచు):—“రంగమ్మా! క్షేమంగా యున్నావా?”

రంగమ్మ:—బాబూ! మీదయవలన క్షేమంగా యున్నాను!”

ముర:—“నాదయ నీకెందుకే! నరహరి దయ యుండేచాలు! అతడేమిస్తాడా నేనేమీ యివ్వనా!”

రం:—“అబ్బో మీరు పెద్దోళ్లబాబు! మీరలా శలవివ్వటం న్యాయమేనా?”

ముర:—(పది రూపాయల నోటు తీసి) “ఇదిగో యీపదిరూపాయలు తీసుకో పాపం! దరిద్రపుముండకూతురివి. పండుగకు బట్టలు కుట్టించుకో!”

రంగ:—(అందుకొని) “చిత్తం బాబు! మీమాటయినలేదా?”

ముర:—“అయితే రంగమ్మా! నరహరిదగ్గర కెందుకెళ్లావు?”

రంగ:—'లేదుబాబు! అతనేపిల్చి యేదో వుత్తరం యిచ్చారు మణమ్మకిమ్మని! చూడండి కావలిస్తే?" అని యుత్తరము నందించెను. (పదిరూపాయల మెజా.)

మురహారి వెంటనే యిటూ అటూ చూచి, ఉత్తరం విప్పి తొందరగా జదువుకొని, తలనూపుచూ రంగమ్మచేతి కిచ్చేశా డాయుత్తరాని. రంగమ్మ అతనితో "బాబూ! యీవిషయం యేరితో చెప్పకండేం! నాపీక పోతుంది!" అనుచు రామామణి యింటికి బోయెను. మురహారి ముసిముసి నగవులతో తక్షణమా ప్రదేశము వీడెను.

..............................

రామామణి పుస్తకాన్ని చదువుచూ, మధ్యమధ్య ఆలోచన జేయుచూ కూర్చుంది కుర్చీమీాద. అంతలో రంగమ్మవచ్చి నరహారి యుత్తరాన్ని యివ్వగా, అందుకొని, గడితలుపు వేసుకొని యుత్తరమును ముద్దుపెట్టుకొనుచు, యిట్లు మనంబున జదువసాగెను.

సుగుణమణీ! రామామణీ!

నాడెందము నీయందము నాకర్షించిన దాది నన్ననేక విధముల కామాతురునిగ జేయుచున్నది. ఎన్నికట్లు బాటుల జేసికొందమన్నను, యాతుంటరి పువ్విల్తుడు నరకు చేయక తనవాడి శరములచే నన్ను వీడించుచున్నవాడు. రామామణీ! నేటిదిన మమావాశ్య. గాడాంధకార బంధురమై యుండనోపు. ఊరివెలుపల నున్న బంగళావద్ద రాత్రి 9 గంటలకు మనయిరువురి సమావేశమునకు ననుకూలముగా నుండును. నీవాలస్యము సేయక, అసమ్మతిని జూపక, భయంబుగానక, సంకోచము జెందక అచ్చటికి వచ్చి నన్నుకలసి కొందువని తలచుచున్నాను! నీవె యీప్రపంచమున నాప్రియతమ్మైన వస్తువువి. మఱువవద్దు! నెచ్చెలీ! ముద్దులు!"

ఇట్లు
నీహృదయచోరుడు
'నరహరిరావు'

ఆయుత్తరము నెన్నియో పర్యాయముల జదువుకొని, నిట్టూర్పు పుచ్చి, ప్రాణప్రియుని యవస్థకు విచారించి, యెట్టకేల కారాత్రి, జననీజనకుల కన్నుగప్పి, యూరివెలుపలకు జననిశ్చయించుకొనెను.

### ౫

రాత్రి 8 గంటలు. ఆనాడమావాశ్య యగుటచే జనుల యలజడి వీధులలో తగ్గివది. పట్టణ మంధకార బంధురమై (పురపాలకసంఘమువారి మిణుకుదీపము లున్నవిలెండి) యొకరినొకరు కనుగొనుటకైనను వీలుకానట్లు లుండెను. ప్రతి వ్యక్తికిని బయటికి వచ్చుటకుగూడ కష్టముగా నున్నది. గ్రామసింహములు అరునొక్కరాగముతో 'మామా లేమిటి చెప్పేర' న్నట్టుగా శృతిని వేస్తున్నాయి.

రామామణి భోజనమును త్వరగభుజించి, ఒయ్యారముగ నలంకరించుకొని, పరిమళ ద్రవ్యముల నందుకొని, చేతిని జేబురుమాలుధరించి, బర్మాశాండిల్సు తొడుగుకొని, తిన్నగ నిర్ణీత స్థలమునకు రతీదేవియో యనబోవుచుండెను.

అంతకుపూర్వమే కాచుకొని కూర్చున్నా డొకవ్యక్తి. రామామణి రాకజూచి యాపురుషుడు, యెదురుపోయి, సంభాషింపవలదని సంజ్ఞనిచ్చి, యాపైకై దండత్తో బంగాళాలోనికి బోయాడు మన్మథుడిలా. ఇరువురు బెంచీమీాద కూర్చున్నారు. రామామణి కొకకిల్లీనిచ్చి, తా

నొకటి బిగించి, శరీరము పులకరింప యామెను బిగియార కౌగిలించుకొని, ముద్దుల వర్షమును గురిపింపసాగెను. హృదయచోరుండగు నరహరి యేయని తలచి రామామణి యాతనిచేతలకు ప్రత్యుపకృతిగా యాతని మనసార కౌగలించుకొనుచు సౌఖ్యము ననుభవించుచుండెను.

అంతయు నిశ్శబ్దము. రమారమి 9 గంటలైనది. ఆసమయంలో నొకపురుషుడు బంగాళాలో ప్రవేశించి తన కరదీపికను వెలిగించెను. ఎదుట నున్న సీనును దిలకించి అతనికి కోపంవచ్చింది. రామామణి వేరొకరి కౌగిలిలో నుంటాయని అసూయతో యాపురుషుని వెన్నుపై నొక తన్ను తన్నెను. రామామణి భీతహరిణియై నోటమాటలేక భయ సంభ్రమములతో బొమ్మవలె నిలబడింది. వెంటనే మొదటిపురుషుడు (మురహరి) దెబ్బలాడుట కుపక్రమించేడు నరహరితో.

అంతలో రామామణి తనమోసమును గ్రహించి ధైర్యంగా చేబెత్తంతో ఒక్క ప్రహారణమును ప్రెజెంటుచేసింది. దాంతో తడుముకుంటూ దారితీసేడు మురహరి. ఎన్నితన్నులు తినినను ఒక బబ్బట్టుతో సాటియా!" యన్నట్లు, యిద్దరిచేత (రామామణీ నరహరులు) తన్నులుతిన్నా, తన ప్రతిన నెరవేర్చుకున్నాడు తుదకు.

నరహరిరావు సిగ్గుచే తల వంచుకున్నాడు. రామామణి ఊరక అతనివైపుచూస్తూ నిల్చుండి. నరహరి చీకటి సరసము మురహరికి లభించింది. మించినదానికి వగచిన లాభంలేదంటూ యిరువురు చేయికిచేయి తగిలించుకొని దారితీశారు యిండ్లవైపు. మఱునాడు గోడలమీద చూతురుకదా! ఏమనిఉంది "చీకటి సరసం" అని పెద్దఅక్షరములతో___

నాకుగూడా టైం అయిపోయింది కనుక శలవు తీసుకుంటున్నాను.....................

---

భక్తకుచేల. (గత సంచిక తరువాయి)

వనమున పడిపోయిన కుచేలుని శ్రీకృష్ణుడు తన ద్వారకకు, సముద్రమధ్యముననున్న ద్వారకకు గొనివచ్చినట్లు భాగవతంబున గానరాదు. ఈసీను ఈలపాటకొరకుగాబోలు, ఏర్పరచినట్లున్నది.

తనభక్తులంగాపాడ పరమాత్ముడు తక్షణము వెడలెనని విని యుందుముగాని, ప్రక్కనున్న స్త్రీజనము వినునట్లుగా "హా దుర్భరము, సహింపజాల" యని యనినట్లు విని యుండలేదు.

ఫిల్ముల తయారు చేయునప్పుడు' తమలో తాము అనుకొను వాక్యములు పైకిచెప్పకుండ వాటిభావమునే ప్రకటించవలెనని అనుభవనీయులగు వారు నాకు చెప్పియుండిరి.___

"కరకటశాస్త్రియు, దీక్షితులును," కవిగారి నాటకంబున రాజపురోహితులనియు, ఇంచుమించు మంత్రులుగా నుండిరనియు గోచరమగుచుండ రాజాస్థానమున చేతులుకట్టుకొని, భటులవలె నిలబడునట్లు డైరక్టుచేయుట చూడగా బ్రహ్మద్వేషముగా కనబడుచున్నది.

శాస్త్రిపాత్ర, రాజపురోహితుడై యుండగా చేతులకు కంకణంబులును, చెవులకు కుండనాలును లేకుండుట భావ్యముగాదు.

పాపము శిశుపాలపాత్రధారి, సింహాసనముపై ఎట్లుకూర్చోవలెనో క్రొత్తవారగుటచే తెలియలేదో, డైరెక్టరుగారు గమనించలేదో, ఏకారణమో తెలియదు.___